క్లుప్తంగా

ఆస్పత్రి అభివృద్ధికి కృషి



అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

కంచిలి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి నూతన కార్యవర్గం తరఫున ఐక్యంగా కృషి చేస్తామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి తెలియజేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి, కమిటీ కన్వీనర్ కణితి రాజేష్ అధ్యక్షతన ఆస్పత్రి ఆవరణలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రికి కావల్సిన అంశాలు, ఆర్థికపరమైన విషయాలను చర్చించి, ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సమావేశంలో ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి, పీహెచ్‌సి వైద్యాధికారి బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కారం



మంచినీటి బోర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

పలాస: మండలంలోని బ్రాహ్మణతర్లా గ్రామ ప్రజల మంచినీటి సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. సుమారు రూ.15 లక్షల అంచనా వ్యయంతో గ్రామంలో 5 చోట్ల బోర్లు వేశారు. బోర్లను ఎంపీపీ ఉంగ ప్రవీణ, జెడ్పీటీసీ మచ్చ రత్నాలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చొరవతో నీటి సమస్యను పరిష్కరించామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలియజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు పైల వెంకటరావు, ఎంపీటీసీ తుంగాన రమణమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉంగ సాయికృష్ణ, ఎంపీడీవో ఎన్.రమేష్‌నాయుడు, మాజీ ఎంపీటీసీ దంతం వైకుంఠరావు, పొందరి ఈశ్వరరావు, పైల రంజనీ, కోరాడ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సీతమ్మ గుడి వద్ద వైఎస్సార్‌సీపీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

కదిలిన ప్రచార రథం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కళాకారులు

పలాస: మండలంలోని చిన్న నీలావతిలో ఈనెల 11న జరగనున్న సిక్కోలు జానపద కళాజాత ప్రచార రథం సోమవారం బయల్దేరింది. నారాయణపురం గ్రామ దేవత బైకాల పోలమ్మ తల్లి ఆలయ ఆవరణలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి కుత్తుం వినోద్, జానపద గాయకుడు గేదెల తులసయ్య, దాసరి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సత్తాచాటిన తులసయ్య



జీ-9 సిల్వర్ మెడల్, ట్రోఫీతో తులసయ్య

ఇచ్ఛాపురం రూరల్: ఆత్మ విశ్వాసం ఉంటే దేనినైనా సాధించవచ్చని రుజువు చేశాడు ఇచ్ఛాపురం మండలం తులసిగాం గ్రామానికి చెందిన తులసయ్య అనే దివ్యాంగుడు. వీల్‌చైర్ బాస్కెట్ బాల్ క్రీడలో జీ-9 హైదరాబాద్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ, ఈనెల 8న పూణేలో జరిగిన 'ఇండియాన్స్ ఫస్ట్ వీల్‌చైర్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్-2023' పోటీలో ప్రతిభ కనబర్చి జట్టును రన్నర్ స్థానంలో నిలిపాడు. అలాగే వ్యక్తిగతంగా జీ-9 సిల్వర్ మెడల్ సాధించాడు. ఆయనను పలువురు అభినందించారు.

ఇస్కలపాలేంలో నాదెండ్ల పర్యటన



మత్స్యకారులతో మాట్లాడుతున్న నాదెండ్ల మనోహార్

సోంపేట/వజ్రపుకొత్తూరు రూరల్: జనసేన పార్టీ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహార్ ఇస్కలపాలేం గ్రామంలో సోమవారం పర్యటించారు. ఇటీవల అదే గ్రామానికి చెందిన ఆ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బైపల్లి ఈశ్వరరావు కుమారుడు మృతి చెందాడు. దీంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేశారు. అనంతరం స్థానిక మత్స్యకారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పార్టీ నాయకులు విశ్వక్సేన్, దాసరి రాజు, గేదెల చైతన్య తదితరులు పాల్గొన్నారు. అలాగే వజ్రపుకొత్తూరు రూరల్ మండలం నువ్వలరేవు గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి మువ్వల నాగేష్ కుటుంబాన్ని పరామర్శించారు. అనుమానస్పదంగా మృతి చెందిన నాగేష్ కుటుంబానికి అండగా ఉంటామన్నారు.



కాశీబుగ్గ: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



టెక్కలి: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తదితరులు



సంతబొమ్మాళి: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజా సంకల్ప యాత్ర చరిత్రాత్మకం



కవిటి: కేక్ కట్ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ తదితరులు



కోటబొమ్మాళి: పేదలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



నందిగాం: సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న తిలక్ తదితరులు

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- ప్రజా సంకల్ప యాత్ర పూర్తయ్యి నాలుగేళ్లు
- వేడుకలు నిర్వహించిన వైఎస్సార్‌సీపీ నాయకులు

టెక్కలి: రాష్ట్రంలోని ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకునేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర చరిత్రాత్మకమని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. ప్రజా సంకల్ప పాదయాత్ర ముగిసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా టెక్కలిలో విజయోత్సవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎ.సరోజనమ్మ, వైస్ ఎంపీపీలు పి.రమేష్, ఎం.కిషోర్, మాజీ ఎంపీపీ తిర్లంగి జానకిరామయ్య, పీఏసీఎస్ చైర్మన్ పి.జనకమోహన్‌రావు, నాయకులు బి.హరి, పి.హేమలత, పి.వైకుంఠరావు, బి.తులసీరావు, ఎస్.సాబతో, హెచ్.వెంకటేశ్వరరావు, ఆర్.జయమోహన్, ధవళ కృష్ణ, ఆర్.మురళీ, టి.లోకేష్, పి.మోహన్, ఎస్.మోహన్, బి.రాజు పాల్గొన్నారు.

రాష్ట్రంలో జనరంజక పాలన

ఇచ్ఛాపురం రూరల్: ప్రజా సంకల్ప యాత్ర విజయ స్థూపం సాక్షిగా రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జనరంజక పాలన అందిస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ప్రజా సంకల్ప యాత్ర ముగిసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఇచ్ఛాపురం మండలంలోని లొద్దపుట్టి వద్ద నిర్మించిన విజయస్థూపం వద్ద సోమవారం కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ మాట్లాడుతూ నాటి టీడీపీ చీకటి పాలనకు చరమగీతం పాడేందుకు చేపట్టిన ప్రజా సంకల్పయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ నర్తు రామరావు, సీడాప్ చైర్మన్ ఎస్.శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్‌పర్సన్ సల్ల సుగుణ, ఇచ్ఛాపురం, కంచిలి ఎంపీపీలు బోర పుష్ప, పైలా దేవదాసురెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతీ దివ్య, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, సర్పంచ్‌లు కారంగి త్రినాథ్ రెడ్డి, దుక్క ధనలక్ష్మీ, నీలాపు సారధిరెడ్డి, ఎంపీటీసీలు మాసుపత్రి చక్రవర్తిరెడ్డి, దుద్ది సతీష్‌కుమార్, పిట్ట హేమలత, పొడుగు రమణ, కౌన్సిలర్లు సుగ్గ ప్రేమ్‌కుమార్, బచ్చు జగన్, బుద్దేపు త్రినాథ్, సాలిన ఢిల్లీ పాల్గొన్నారు.

కవిటి: ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా 3,648 కిలోమీటర్ల పాదయాత్ర చేసి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించారని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. ప్రజాసంకల్ప యాత్ర ముగిసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా గొండ్యాలపుట్టుగలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీ జీఅండ్‌బీ కార్పొరేషన్ చైర్మన్ నర్తు రామారావు, సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, దుక్క లోకేశ్వరరెడ్డి, కవిటి మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, కంచిలి, సోంపేట, ఇచ్ఛాపురం ఎంపీపీలు పి.దేవదాస్‌రెడ్డి, డాక్టర్ నిమ్మన దాస్, బోర పుష్ప, ఇచ్ఛాపురం జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, డీసీఎంఎస్ చైర్మన్ సల్లా సుగుణమ్మ, కవిటి వైస్ ఎంపీపీలు పి.నేతాజీ, కర్రి గోపయ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు దేవరాజ్‌సాహూ, సభ్యులు ఎన్ని అశోక్, కాయ భీమసేన్, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు దువ్వు కృష్ణారెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు, మండల కో–ఆప్షన్ సభ్యుడు పాండవ చంద్రశేఖర్, ఎంపీటీసీలు ఎ.హేమలత, పి.నీలాచలం, ఎం.శంకర్‌ప్రధాన్ తదితరులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి: పాదయాత్రలో ఇచ్చిన హామీలను దాదాపుగా అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఎంపీపీ మెరుగు రాజేశ్వరి అన్నారు. ప్రజా సంకల్ప యాత్రకు నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా మండలంలోని నౌపడలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, సర్పంచ్ పి.బృందాదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు పి.రవికుమార్‌రెడ్డి, ఎన్.భీమారావు, పి.రామకృష్ణ, కె.సతీష్, ఎల్.రాముడు, బి.సుధాకర్, ఎం.అప్పారావు, జె.బాబురావు పాల్గొన్నారు.

నందిగాం: తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుంచే ప్రజారంజక పాలనకు శ్రీకారం చుట్టారని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. పాదయాత్ర ముగిసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు లక్ష్మీకాంతం, వసంతకుమార్, కురమాన బాలకృష్ణారావు, జడ్యాడ జయరాం, అంబోడి విష్ణు, సర్లాన బైరాగి పాల్గొన్నారు.

కాశీబుగ్గ: ప్రజా సంకల్ప యాత్ర ముగిసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు కాశీబుగ్గలో వేడుకలు నిర్వహించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు, వైస్ చైర్మన్లు మీసాల సురేష్‌బాబు, బోర కృష్ణారావు, ప్రభుత్వ విప్ శంకర్‌పండా, సీహెచ్‌సీ చైర్మన్ డబ్బీరు భవానీ శంకర్, కౌన్సలర్లు పిచ్చుకల అజయ్, సవర సోమేశ్వరరావు, కో–ఆప్షన్ సభ్యులు రోణంకి శ్రీనివాసరావు, బమ్మిడి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: ప్రజా సంకల్ప యాత్ర ముగిసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమీపంలో ఉన్న మహానేత డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ దుంగ శిమ్మన్న, వైస్ ఎంపీపీ దుక్క రోజారాణి, సర్పంచ్‌లు నూక సత్యరాజ్, కె.సంజీవరావు, గెడ్డవలస నాగు, మొజ్జాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం ధ్యేయం



150 రోజులు పూర్తయిన సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- కవిటిలో గడప గడపకూ మన ప్రభుత్వం
- 150 రోజులు పూర్తి చేసుకున్న కార్యక్రమం

కవిటి: ప్రజా సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. కవిటి-2 సచివాలయం పరిధిలో 150వ రోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. స్థానిక బస్టాండ్‌లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీగా ప్రతి గడపకూ వెళ్లారు. ర్యాలీలో మహిళలు, పార్టీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు.

గత మూడేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం స్థానికుల సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గిడుగు ముని మనమరాలికి సత్కారం



స్నేహలతను సత్కరిస్తున్న అభిమానులు

కాశీబుగ్గ: గిడుగు రామ్మూర్తి పంతులు ముని మనమరాలు పి.స్నేహలత మురళిని పలాస పరిసర ప్రాంతాలకు చెందిన సంగీత, సాహితీ ప్రియులు మర్యాదపూర్వకంగా కలిశారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ శివరాం లాడ్జిలో ఆమె బస చేసిన స్థలానికి చేరుకొని సత్కరించారు. కార్యక్రమంలో గిడుగు రామ్మూర్తి కళాపీఠం అధ్యక్షుడు బద్రి కూర్మారావు, లలిత కళారంజని వ్యవస్థాపక అధ్యక్షుడు బూర్జ కోటేశ్వరరావు, అధ్యక్షుడు కొత్తపల్లి చిన్నాచారి, గ్రీన్ ఆర్మీ అసోసియేషన్ అధ్యక్షుడు బోనెల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పింఛన్ల పంపిణీ



మందస: సొండిపూడి సచివాలయం వద్ద సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పింఛన్ల పంపిణీ కొనసాగుతోంది. గ్రామాల్లో నాయకులు, అధికారులు పింఛన్లను అందజేస్తున్నారు. ఈనెల నుంచి పెంచిన పింఛన్ సొమ్ము రూ.2750 లను అందజేస్తున్నారు. దీంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కాశీబుగ్గ: కొత్త పింఛన్లు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ మాధవరావు



కవిటి: బొరివంకలో పింఛన్ మంజూరు పుస్తకాలు అందజేస్తున్న సర్పంచ్ శ్రీరాంప్రసాద్ తదితరులు

అభివృద్ధి పనులకు రూ.2.56 కోట్లు

టెక్కలి: మండలంలో చేపట్టిన వివిధ రకాల అభివృద్ధి పనులకు సంబంధించి రూ.2.56 కోట్ల చెల్లింపులు చేసినట్లు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తెలియజేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 2021-22 సంవత్సరానికి సంబంధించి జనరల్ ఫండ్ ద్వారా 138 అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. అలాగే 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి 45 రకాల అభివృద్ధి పనులు ప్రారంభించగా, ఇప్పటికే 14 పనులు పూర్తి చేశారని దీనికి రూ.27 లక్షలు చెల్లింపులు చేసినట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీపీ ఎ.సరోజనమ్మ, ఎంపీడీవో జి.ఉమాసుందరి, వైస్ ఎంపీపీలు పి.రమేష్, ఎం.కిషోర్, మండల ఇంజనీర్ ఎస్.ఎల్.నాయుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రేడ్-2 ప్రమోటెడ్ వీఆర్వోలకు సర్వే పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ వారంతా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు.

పెరటి కోళ్ల పెంపకంతో ఆర్థికాభివృద్ధి

టెక్కలి: స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు పెరటి కోళ్ల పెంపకంతో ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. వైఎస్సార్ కాంతి పథం ఆధ్వర్యంలో మండలానికి మంజూరైన 52 యూనిట్లను ఆయన చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు 11 కోళ్లతో రూ.3,970లకు విలువైన పెరటి కోళ్ల యూనిట్‌ను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో 400 యూనిట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. పెరటి కోళ్లతో పాటు దాణా, మందులను సైతం అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎ.సరోజనమ్మ, వైస్ ఎంపీపీ పి.రమేష్, ఎంపీటీసీ పి.హేమలత, ఎస్.అప్పలరెడ్డి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ఎస్.శంకర్, పథకం డీపీఎం సన్యాసిరావు, ఏసీ శ్రీరాములు, ఏపీఎం నారాయణరావు, నాయకులు బి.హరి, ఆర్.మురళి, బి.రమేష్, గురివినాయుడు, అనంతయ్య, జి.మోహన్‌రెడ్డి, బి.రాకేష్, పి.శ్రీనివాస్, ఎస్.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పలాస హైస్కూల్ సందర్శన



అధికారులతో మాట్లాడుతున్న ఆర్‌జేడీ జ్యోతికుమారి

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆర్‌జేడీ జ్యోతికుమారి సోమవారం సందర్శించారు. పాఠశాలలో సుమారు రూ.2 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పర్యవేక్షణలో పలాస మండల ఎంఈవో శ్రీనివాసరావు, హెచ్‌ఎం డి.తులసీరావు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపలో సంతోషాలు



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- టెక్కలిలో గడప గడపకూ మన ప్రభుత్వం

టెక్కలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలోని ప్రతి గడపలో సంతోషాలు వెల్లివిరుస్తున్నాయని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. టెక్కలి మేజర్ పంచాయతీ గ్రామ సచివాలయం-4 పరిధి భూలోకమాత వీధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత మూడున్నరేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ కార్యకర్తలకు మాత్రమే సంక్షేమ పథకాలు అందేవని, కానీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలియజేశారు. అనంతరం స్థానికంగా మురుగు నీటి సమస్యను తెలుసుకొని తక్షణ పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ఆయనతో పాటు ఎంపీపీ ఎ.సరోజనమ్మ, ఎంపీటీసీ పి.హేమలత, పీఏసీఎస్ చైర్‌పర్సన్ పి.జనకమోహన్‌రావు, వార్డు సభ్యులు మండల రజని, పీత రమణబాబు, వర్తక సంఘం అధ్యక్షుడు వి.గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

సర్వసభ్య సమావేశం నేడు

కోటబొమ్మాళి: స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం 10 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సమావేశానికి మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు తప్పనిసరిగా హాజరవ్వాలని కోరారు.

12న జిల్లాస్థాయి ప్రతిభా పరీక్ష

మందస: మండలంలోని బాలిగాంలో ఈనెల 12వ తేదీన జిల్లాస్థాయి ప్రతిభా పరీక్ష నిర్వహించనున్నట్లు గ్రామపెద్దలు, పూర్వ విద్యార్థులు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. స్వామీ వివేకానంద జయంతి సందర్భంగా పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. ఒక పాఠశాల నుంచి ఎన్ని గ్రూపులైన పాల్గొనవచ్చని పేర్కొన్నారు. వివరాలకు 94918 15718, 99082 64758 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఆర్థిక సాయం అందజేత

కంచిలి: మండలంలోని జక్కర గ్రామానికి చెందిన బండి తిరుపతి అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో ఆయనకు ఇచ్ఛాపురానికి చెందిన సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్ సభ్యులు రూ.7 వేల ఆర్థిక సాయం సోమవారం అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

దర్యాప్తు చేపట్టండి

కోటబొమ్మాళి: మండలంలోని కురుడు పంచాయతీలో రూ.5 లక్షల నిధులను సర్పంచ్ కోతి చిన్నారావు, కార్యదర్శి మొబినిషా దుర్వినియోగం చేశారని, దీనిపై సమగ్ర విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీ వార్డు సభ్యులు రొక్కం ఆదిబాబు, డి.ఆదిలక్ష్మి, ఎం.సాయమ్మ, దండాసి సింహాచలంలు ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు.

ప్రభుత్వ సేవలు వినియోగించుకోవాలి

వజ్రపుకొత్తూరు రూరల్: ఆరోగ్యకరమైన సమాజం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని వజ్రపుకొత్తూరు పీహెచ్‌సీ వైద్యాధికారి షేక్ సందాని భాషా అన్నారు. ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు అవగాహన కార్యక్రమం సోమవారం చేపట్టారు. ఆరోగ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పరామర్శ

కవిటి: కళింగపట్నంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త కర్రి బాలరాజు తండ్రి జగన్నాయకులు ఇటీవల మృతి చెందారు. దీంతో ఆయన కుటుంబాన్ని ఏపీ జీఅండ్‌బీ కార్పొరేషన్ చైర్మన్ నర్తు రామారావు సోమవారం పరామర్శించారు. ఆయనతో పాటు ఉప్పాడ శేషయ్య, మేఘనాథం తదితరులు ఉన్నారు.

ఆర్తజన సేవ

సోంపేట: స్థానిక సత్యసాయి సేవాసమితి యువత ఆధ్వర్యంలో సోమవారం ఆర్తజన సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలో మానసిక సమస్యలు, ఎటువంటి ఆదరణ లేకుండా తిరుగుతున్నవారిని గుర్తించి సపర్యలు చేశారు. జుత్తు కత్తిరించి, స్నానాలు చేయించడంతో పాటు, కొత్త బట్టలు ధరింప జేసి, భోజనాలు అందజేశారు. ఆనందంగా గడపాలని సూచించారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

కంచిలి: మండలంలోని బొగాబెణి పంచాయతీ పరిధి యు.బొనమాళి గ్రామంలో పంచాయతీ నిధులతో అభివృద్ధి పనులకు ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి చేతులమీదుగా సోమవారం భూమిపూజ చేశారు. సర్పంచ్ గణప సింహాచలం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు బొండాడ వైకుంఠరావు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మిడి రామదాసు,లడ్డుకేశవపాత్రో పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

కోటబొమ్మాళి: పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మేజర్ పంచాయతీ కోటబొమ్మాళి ప్రత్యేకాధికారి ఎం.లోకనాథం, ఈవో ఆర్.యోగేశ్వరరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం, పశు వైద్యశాల, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయ సముదాయం వద్ద పంచాయతీ సిబ్బందితో కలిసి పారిశుద్ధ్య కార్యక్రమాలను సోమవారం చేపట్టారు. పంచాయతీలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద చెత్త వేస్తే రూ.500 జరిమానా విధించనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాళ్ల సంజీవరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కావ్యశ్రీ, డీపీ మోహన్ పాల్గొన్నారు.